గొప్పవారితో గుసగుసలు-3. కలియుగ చక్రవర్తులు:

అశోకుడు

కీ॥ శే॥ వారణాసి శ్రీనివాసరావు

[పాటలీపుత్రశిథిలాల్లో రాజభవన భ్భరంతులమీద నిల్చుని కాచుకున్న వన్నొక ఆజానుబాహుడైన తేజస్వి, మహాశాంతమూర్తి సమీపించి—]

అశోకుడు: ఎందుకయ్యా, నీవు పిలిచింది?

నేను: ప్రభో, తమ రశోకచక్రవర్తులేనా?

అ: (చిరునవ్వు) నీమంత్రబల మెరక్కనా అసందేహం; లాకుంటే మాపంటివాండ్లపట్ల మంత్రం పారదేమోననా?

నే: స్ఫుటం చేసుకుందామనే. మానవస్వభావంచా అడగడంగాని తమ రన్న కారణాలు గాదు.

అ: (పచార్లుచేస్తూ) సరే. దేనికి మమ్మల్ని రమ్మంది?

నే: కొన్ని సందేహాలు తీర్చుకోడానికి.

అ: అనే దేవి చెబితే వచ్చాం. ఏమిటో అడుగు.

నే: వారికి నామీద మహానుగ్రహం! తమరు పిప్పలీవనక్షత్రియులా?

అ: క్షత్రియుల మే గాని, పిప్పలీవన క్షత్రియు లేమిటి? (జ్ఞప్తి నటించి) ఓహో, అదా! అబ్బా, మావెనుక మూడో తరంలో మాటా? ఆం.

నే: తమమతం?

అ: ఈదేశంలోవాండ్ల కింకొక మత మెక్కడిది, ఆర్యమతం గాక?

నే: బౌద్ధమతం గాదండీ?

అ: బౌద్ధమత మంటూ ఒకటి బయల్దేరింది, మీకాలంలో. మారోజుల్లో బౌద్ధసిద్ధాంతం గాని మతం గాదు. మా దాసిద్ధాంతం గాదు.

నే: అంటే?

అ: అంటే, మేం దాన్నభిమానించి, దాన్లో వున్న నిగ్గుల్నేరి వాటిం నూటి చూచుకుని అనువర్తించాంగాని, మేం దాన్నెప్పుడూ స్వీకరించలా. అట్లాటివా టెన్నిట్నో భరించగల పూర్వార్యమతంతోనే కాలం గడిపాం.

నే: బిందుసార మహారాజుగారికి తాము ప్రథమ కుమారులా?

అ: (మొగం కనుపించీ కనపించకుండా తిప్పుతూ) కాం.

నే: తమకంటే పెద్ద లున్నారా?

అ: ఆ.

నే: వా రుండగా తమరు సింహాసన మెట్లాగెక్కారు?

అ: (చిరునవ్వు నవ్వి) అడగవయ్యా! స్వర్గంలో అంతా చెప్పనే చెప్పారు "ఆయన ఘంకటంగా ప్రశ్నిస్తాడని."

నే: ఓపిగ్గా సమాధానం జెప్పడం తమ కలవాటుకదాని నా ఆశ.

అ: అవున్లే. వాం డెవ్వరూ, ఇద్దరే వుండే వారు, లాకపోవడం చేత మేమే యెక్కాల్సొచ్చింది.

నే: ఎవ్వరూ లాకపోవడంచాతంటే!

అ: యుద్ధాల్లో మృతి నొందడంచాత.

నే: తమతో జేసిన యుద్ధాన్లోనా?

అ: (చిరునవ్వు నవ్వి) పట్టుదలగా ప్రశ్నిస్తావే! ఆ; మొదటవా రిద్దరూ రాజ్యంకోసం యుద్ధం జేసారు. ఒకరు మరణించారు. మిగతా వారు మాతో పోరి మృతినొందారు.

నే: తమకంటే పెద్దవారు కదా, వా ర్నెలనీకుండా తమరు...

అ: ఏమిటోయ్ ప్రశ్న? రాజకుటుంబమోయ్.

నే: చిత్తం: బుద్ధగుప్తు డెవరండీ?

అ: ఆయన మా సేనాని; బౌద్ధుడు. ఆయనే మాకు రాజ్యాన్ని సంపాదించిపెట్టింది.

నే: బౌద్ధుడు సేనా నేమిటండీ—యుద్ధాలు హింసాప్రదాలుగా?

అ: రకరకాల బౌద్ధు లుండేవారు. బౌద్ధసిద్ధాంతాభిమానులు, లోక్యంలో దిరుగుతూండేవారు. ఆయన వారిలో నొకడు.

నే: చిత్తం: తమకాలంలో జరిగింది కళింగదండయాత్రొకటేనాండి?

అ: ఊం.

నే: దాని క్కారణమండీ?

అ: మాకు మూడ్నాలుగు తరాల్నాడు ఖారవేలు డనే కళింగాధిపతి మగధరాజ్యంలో ప్రవేశించి పాటలీపుత్రాన్ని పట్టుకుని రాజ్యాన్ని చీకాకుజేసి పోయినాడు. వచ్చినవాడందరితోబాటు రాజ్యా న్నాక్రమించుకుని పాలించకుండా ప్రజలను బాధించి, ఊళ్ల దోపిళ్లాజ్ఞాపించి, రాక్షసనీతి నవలంబించాడు. అసమానబలసమేతుడవడం చాత, చక్కని సైన్యాన్ని తయారుచేసి తనతర్వాతవారి కొప్పగించిపోవడంచాత మా తాతగారు తండ్రిగార్లనాడు ఆ అవమానానికి తగ్గ ప్రతిక్రియ చేద్దామని వాగెంత ప్రయత్నించినా కొనసాగిందికాదు. తాతగారు మా తండ్రిగారికి, వారు మాకు ఎరిగించిన చివరికోరికా ప్రతిక్రియానిర్వాహణే. మేం రాజ్యానికి రాగానే ఆ పనిని జయప్రదంగా నెరవేర్చాం.

నే: జయప్రదంగా నేమిటి, మహాఘోరంగా ననుకుంటూరే!

అ: (తల వంచుకుని నేల బొటనవేలు రాయుచూ) ఆ. అట్లాగే. కళింగకళేబరాలు గుట్టలు పడ్డాయ్: రక్తం ఏరై పారింది. షుమారు 15,000 మంది చెరబడ్డారు. ఇప్పటికీ మాకు వొళ్లు జలదరిస్తుం దా దృశ్యాల్ని తలుచుకుంటే!

నే: ప్రభువులుగదా, తమ రాపలాకపోయ్యారా?

అ: ఎంత పిచ్చివాడవోయ్! ఖారవేలుడు మాగధులకు గావించిన అవమానాన్ని మాపుకుంటేగాని ఆయుధాలు దింపమని ఉద్యమించిన సేనాపతులను, సైనికులను ఆపడానికెన్ని గాక మొన్న రాజ్యాని కొచ్చిన ప్రభువశమా? అప్పటికీ మా అంగరక్షకులతో గొంతకొంత వారించి, చెరబడ్డవాండ్లందరిని వదలిపెట్టి ఆ రాజ్యాన్ని పూర్తిగా లొంగదీయక దాని వ్యవహారాల్ని చూచీ చూడనట్లు కనిపెట్టాం.

నే: తమ సామ్రాజ్య మెంతవర కుండేదండి?

అ: తాతగార్రోజుల్లోనే దక్షిణాన కావేరీనది వరకు, వాయువ్యాన పారసీకరాజ్యపుసరిహద్దు వరకూ, అక్కడ దక్షిణాన పారసీక సముద్రం దాకా వుండేది. మిగతావైపుల హిమవంతాన్నానుకుంది. మారోజుల్లో కళింగం గూడా కలిసింది.

నే: చిత్తం: తమ రా కళింగఘోరావస్థను జూచి తమ రాజునీతిని మార్చారంటూరే?

అ: (కొంచె ముండి) వాస్తవం. బుద్ధెరిగినప్పట్నుంచీ మా కొక ఊహ తోచేది. "రాజులు రాజ్యాలుకట్టి, సామ్రాజ్యాలు కట్టి యేం సార్థకం. ప్రజాసౌఖ్యం వాటితో అమరుతుందా? ప్రజల్ని నీతిమంతుల్ని చేసే ఉపాయా లున్నాయా? ఉంటే, వాటిద్వారా నందర్నికాకపోయినా చాలామంది నైనా బాగుచేయలేమా? కామక్రోధలోభమదమాత్సర్యాల్ని పూర్తిగా వదల్లేకపోయినా, కొంచెం వాటిని తగ్గించే సాధనాలు విచారిస్తే ప్రజాసౌఖ్యం చేకూరదా?" అని తోచేది. దానికి తగ్గ తంతునంతా ఆలోచించుకుని, తగినవాళ్ల సలహామీద, అవకాశంకోసం వేచివున్నాం. కళింగదండయాత్రావ్యవహారం షుమారు పదేండ్లు పట్టింది. దాన్లో జరిగే ఘోరాల్ని చూచేకొద్దీ పై సంకల్పం దృఢమైనది. అది పూర్తికావడం తోడనే రణభేరిని వేయించకుండా, ధర్మభేరిని వేయించి దిగ్విజయకాంక్షను, ధర్మవిజయవాంఛ క్రిందికి తిప్పాం.

నే: ధర్మవిజయమంటే యేధర్మ మండీ?

అ: ఏ ధర్మమేమిటి ధర్మమనకు. అది నీ కొకటి మా కొకటీనా? మనదేశీయుల కొకటి విదేశీయుల కొకటీనా? మే మేదో బౌద్ధమతా న్నవలంబించామని ఆ మతధర్మాల్నే అనుసరించడానికి మహాప్రచారం సాగించామని మీకాలం వాండ్లనుకోవడం ప్రమాదం. మా స్తంభాలమీద మేం జెక్కించిన నీతు లేమతానివి?

నే: చిత్తం. అన్నిమతాలవారూ అనుసరించదగ్గవి.

అ: ఇకనేం, అవిధంగా మాకోర్కి తీర్చుకున్నాం.

నే: బాగుంది. అయితే, ఆర్యమతస్థులు తమనీతి వాచరించలే దేమండీ? పురాణంలో తమ ర్నార్యప్రభువుగా చాటించలేదేమండి?

అ: దాని కొకటే కారణం. మనసంఘంలో ననుశ్రుతంగా వస్తూన్న కట్టుబాట్ల నాదరించి బ్రహ్మక్షత్రియాధిక్యతే ప్రధానమని మే మన లేదని. పురాణం గూర్చేవా రాజాతివారలే గాబట్టి మమ్మల్ని మ్లేచ్ఛప్రభువుగా పరిగణించారు. దానికేం! అంచాత మా కేమీ లోపం రాలేదు.

నే: చిత్తం: తమరు బౌద్ధమతాన్ని వ్యాపింపజేయడంకోసం తగ్గ వాండ్లను పంపారంటూరే?

అ: మే మందుకోసమే పంపలేదు. మా అ[illegible]కారంతో వెళ్లినవాండ్లు పై మా ధర్మసూత్రాల ప్రచారంకోసం వెళ్లారు. వారితో కొందరా మతప్రచారకు లెళ్లారు. వాండ్లలో మాకుటుంబీకులే వున్నారు. వారు మంచిపని చేయడాని కెళ్తున్నారుకదా, వద్దనడ మెందుకని మేం వారించలేదు గాని, మీరు పోయూపజ్ఞేసి రండయ్యాయని మే మెవర్నీ పంపలా.

నే: చిత్తం. అంటే, తమ సామ్రాజ్యంలో పైనుంచి క్రిందిదాకా రాజకీయాధికార్లతో బాటు ధర్మాధికార్లుండేవారన్నమాట.

అ: ఆ. మండలధర్మాధికారి మొదలు, గ్రామధర్మాధికారి వరకు.

నే: ఆ ధర్మాధికార్లే ధర్మాన్ని తప్పితే?

అ: బాగుంది నీ ప్రశ్న. ఎంత ప్రభువైనా యెవడి కడుపులో దూరి, యెవరి ఊహాపోహాల్ని గమనించగలడు! నలుగురికీ ధర్మవంతుడని నచ్చేవా డొక్కొక్కడైనా వుండడూ ఒకొక్కొక్క రాజ్యభాగంలో! ఆయన్నే నియమించేవాండ్లం. ఆయననీతి తటాపటాయిస్తే మరొకణ్ణి నియమించేవాండ్లం. అయినా పరిపాలనావిషయం చూచీ చూడన ట్లుండడం లౌక్యం.

నే: చిత్తం. అట్లాగైతే యెరక్కడుగుతా— వాండ్లకే రాజకీయాధికారమో, రాజకీయాధికార్లకే ధర్మాధికారమో నిర్ణయించక పోయ్యారా, ఒకొక్కచో టిద్దర్ని పెట్టడానికంటే?

అ: రాజకీయాధికార్లు సాధారణంగా లౌక్యులు. లౌక్యులధర్మరక్తి సాధారణంగా తబ్బిబ్బౌతూ వుంటుంది. అందువల్ల ఆ పని ప్రత్యేకించి అధికార్లను నియమించేవాండ్లం.

నే: చిత్తం. తమరు సర్వదా సామ్రాజ్యంలో పర్యటనం చేస్తూండేవా రంటూరు, నిజమేనాండి?

అ: కాకపోతే రాజధాన్లో గూర్చుని సుఖాలనుభవించడానికోయ్ రా జయ్యేది? అది విదేశ సాంప్రదాయం గాని మనది కాదయ్యా! రాజు ప్రజాసేవలో కాలం గడపా లనే మన పూర్వుల అభిప్రాయం.

నే: అ దేమండీ అట్లా సెలవిస్తారు? రాజైందానికి సుఖానుభవ మక్కర్లేదండీ?

అ: అనుభవించనీవయ్యా, అధికార ముంది కదాని దాన్నే ప్రధానం జేసుకోరా దన్నాంగాని.

నే: ఆ పర్యటనంలో దా మేమేం జేసేవారో అడగొచ్చునా?

అ: అడిగితే నేమీ? ఏనైనా పెద్దవిషయాలుంటే పరిష్కారం జేసేవాండ్లం. ధర్మనాటకాలాడించి మేం స్తంభాలమీద చెక్కించిన నీతుల్నుగురించి ప్రచారం జేయించేవాండ్లం. కళాపోషణ జేసేవాండ్లం. యింకా అనేకమునైన చిల్లర వ్యవహారాలు తీర్మానం జేయించేవాండ్లం. మొత్తానికి ప్రభువు మన కందుతాడా, అబ్బో యెక్కడ రాజధాని మన మేం బోగలమని యెవరూ జెంగపడకుండా కొంచెం ఓపికబడితే, వారు మనఊరుకో, దగ్గర పట్టణాలకో వస్తారుకదా, అప్పుడు మనపని చేసుకుందామనే మాట ప్రతివ్యక్తికీ తోచేట్లు ప్రవర్తించేవాండ్లం. ప్రభువు సులభుడనే పద్ధతిక్రింద చాలా వర కీర్పడ్డ యేర్పాటది.

నే: చిత్తం. సామ్రాజ్యంనిండా రోడ్లు, సత్రాలు, వాట్లో మూన్నాళ్లవరకు నుచితోపాయాలు ప్రజలకు...

అ: ఆ: ఆమాత్రం సౌకర్యా లేర్పరచకుంటే ప్రభుత్వా లెందుకయ్యా! ప్రజలవద్ద పన్నుల పేర దీసుకున్న ధనం ఏదోవిధంగా వారికే ముట్టజెప్పడం ధర్మం.

నే: చిత్తం. ధర్మచికిత్సాలయాలు మనుష్యులకు సరే, పశువులకూ, పక్షులగ్గూడా నేమిటండీ!

అ: (చిరునవ్వు నవ్వుచూ) ఇవన్నీ మా కాలంవాండ్లకు సామాన్యవిషయా లనుపించేవి. మీకంతా విపరీతవిషయా లనుపిస్తాయి కాబోలు! పశువులూ, పక్షులూ మటుకు రాజ్యంలోవి కా—? వాటి క్షేమం, సౌఖ్యంమటుకు పోషించక్కర్లేదా?

నే: పక్షు లెట్లా చికిత్స పొందేవండీ?

అ: పశువులకు వాటికి భగవంతుడు తమ అక్కరను గమనించే శక్తి కటాక్షించాడు. ఒక కుక్క యేం జేస్తుందో పరిగ్గా పరిశీలించి చూస్తే, దాని కేదో రుగ్మత ప్రవేశించగానే అది పోయి కొన్ని రకాల గడ్డిని, మొక్కల్ని [illegible] తింటుంది. అట్లాటివాటి నక్కడక్కడా వైద్యశాస్త్రం మెరుగున్నంతవరకు మన మే సంతతం జేసుంచితే, ఆ చోట్లకే వెళ్లి వాటిబాధను నివారణ చేసుకుంటాయిగా!

నే: (నమస్కరిస్తూ) ప్రభో, తమరు ప్రపంచసామ్రాజ్య న్నేలవలసిన మహాపురుషులు!

అ: (చెవులు మూసుకుని) స్తోత్రపాఠాలు వద్దు.

నే: తమకాలంలో మన కీర్తెంతవరకూ ప్రాకిందండి.

అ: ఏమి పడమర గ్రీసు, ఈజిప్టువరకు, తూర్పున చీనా జపానులవరకు, ఉత్తరాన సైబీరియావరకు, దక్షిణాన సింహళంవరకూ ప్రాకింది.

నే: బౌద్ధమతంగూడా అంతవరకూ నక్కడక్క తేర్పడ్డ దంటూరే?

అ: అదేం కష్టమోయ్, ఆ మతం ప్రాకడానికేం? అప్పటికి దాన్లో పురాణవేదాంత భాగాలు విశేషించలా. సత్ప్రవర్తనా ప్రధానంగా వుండేది కాబట్టి సర్వజనాంగీకారమై ప్రపంచంలో గబగబా వ్యాపించింది.

నే: అది చాలాండీ? మతానికి వేదాంతం, పురాణ మెందుకండీ?

అ: రుచిభేదాల్నిపట్టి యేర్పడుతాయి. శరీరానికి గావలసిన బలం సమకూర్చే ఆహారం తేలికగా పాక మాతూంటే దాన్లో రుచిభేదాలకొరకెన్నెన్ని మార్పులు, మార్గాలు ఏర్పడ్డాయి. కేవలసత్ప్రవర్తన అందరికీ రుచిస్తుందా? అదెందుకుండాలి, అదేమిటి, దాని లాభ మేమి, లోనైన విషయాల్నాలోచిస్తే వేదాంతం బయలుదేరుతుంది. దాన్ని మునుపు వారట్లా గనుకున్నారు, ఇట్లా గనుకున్నారు, వారట్లా వుండేవా రిట్లా వుండేవా రంటే, పురాణాలు బయల్దేర్తాయి. దాంతో మతం పెరుగుతుంది. ప్రతి మతంచుట్టూ యేర్పడ్డ కంపంతా యిదే.

నే: అయితే ఇదంతా మన కామక్రోధాది విశేషాల మహత్తనే తమమతం.

అ: కేవల మదే గాకపోవచ్చు గాని, చాలా వర కదే.

నే: రుచు లంటే, జ్ఞాపక మొస్తూం రోజా తమ పాకశాలలో రెండు నె:

అ: (నన్ను సైగజేసి వారించి) నీకు వరకు రంధ్రాన్వేషణం పనిలా గుంది!

నే: అందుకే గాదండీ గుసగుస లండీ.

(22 వ పేజీ చూడుడు)

నారసింహలేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము, వికార్ణకు, విస్ఫుత్తువ, శుక్లనష్టమును హరించి బలమును కాంతిని వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము——

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 10 అ.

పి. సి. ఏ. & కంపెని. పెరిదేపి—నెల్లూరు జిల్లా

బ్రాంచి: 7 సీనుమొందలి వీధి, మద్రాసు.

పరిణామం

(19 వ పేజీ తరువాయి)

తన భర్త ఏనాటికైనా గుర్తిస్తాడని, అతనిలో ఆ శక్తి ఉందని, ప్రపంచంలో అందరికీ ఆ ప్రేమ ప్రవాహంలో ఈదులాడే భాగ్యముండగా తనకు మాత్రం ఎందుకు లేకుండా పోతుందని—ఇట్టి కోరికలతో, నమ్మకాలతో, ఊహలతో, ఆశలతో, తనభర్తపాదములలో ప్రణతయై స్వార్పణ చేసుకొంటూ, భర్త సానుభూతిని సంపాదించుకోగలననే ధైర్యంతో "రేపు" అని ఆ మధుర ఘడియలకు ఎదురు చూస్తూ కాలం గడుపుతుంది.

మానవుడిలో వుండే ఓర్పుకు కూడా ఒక హద్దు ఉంటుంది. అది దాటితే కట్ట తెగిన ప్రవాహంలాగ వెల్లువలై మనోభావాలు పరుగులెత్తుతాయి. దాంతో ఎన్నో లేనిపోని ఆలోచనలు మనస్సుని క్రుంగదీయ మొదలుపెట్టుతాయి. ఒకొక్కప్పుడు అవి జీవితవినాశనానికిగూడా కారణాలుగా పరిణమిస్తాయి.

సుఖమనేది ఆకాశం మీద మిణుకు, మిణుకు మంటూ వుండే నక్షత్రాల్లాంటిది. నక్షత్రాలు మాత్రం అంతటా ఉంటాయా? మధ్య మధ్య నలుపులు లేవా? అలాగే భార్యాభర్తలు ఎన్నో తప్పులు చేస్తారు. చేశామని కూడ గుర్తించినాక అనుకొంటారు. కానీ ప్రేమ అనేది, సుఖమనేది, నక్షత్రాల్లాగ మిణుకు, మిణుకు మ్మటూనే ఉంటుంది. కానీ ఇది గ్రహించి బ్రతకగలగటం ఎంతో కష్టం.

రాజ్యలక్ష్మిశరీరంలో జబ్బు ప్రవేశించింది. మంచం పట్టిపది హేను రోజులైనా ధర్మారావు, భార్యని చూడటానికి అత్తవారింటికి వెళ్లలేదు. రాజ్యలక్ష్మి, గుడ్డతో ఈగలు తోలుతూ, ప్రక్కలో కూర్చొని వున్న తల్లిముఖంలోకి చూస్తూ "అమ్మా! ఆ కిటికీ తెరువు. ఈ దీపం దూరంగా పెట్టు" అంది.

కిటికీగుండా చూస్తే కాలమహాసముద్రంలో ఒక పాయలాగ తమస్సముద్రం గోచరిస్తుంది. ఎన్ని రాత్రిళ్లు వొచ్చినవో! ఎన్ని గడచి పోయినవో! ఎన్ని రానున్నాయో! నక్షత్రాలు మాత్రం దూరాన మిణుకు, మిణుకు మంటున్నాయి. ఆ నక్షత్రాలు రాజ్యలక్ష్మి లాంటి వేదనహృదయాలను, ఎన్నికోట్ల యిల్లాంటి అభాగ్య జీవుల చావులో, నీరవంగానే చూచి ఉంటాయి. కానీ రాజ్యలక్ష్మి దృష్టికి యీ విషయాలు గోచరించటంలేదు. ఆమె ఆ తారామండలంమధ్య తన భర్త ధర్మారావు ముద్దుముఖాన్ని, సౌందర్యాన్ని నిర్మిస్తూ, పదే, పదే చూచి మురిసిపోతూఉంది...కొంత సేపటికి కంటికొనల్లో కన్నీటి బిందువులు ఏర్పడేవి—ఇదే ప్రపంచంలో ఆమె ఈదులాడుతూ ఉంది. ఈ ఊహాప్రపంచంలో ఎన్నాళ్లు పాపం ఆమె కాలం గడపగలదు?

ఆ రాత్రి "అమ్మా! వారికి ఇవ్వాళైనా కబురు అందిందో, లేదో?" అంది రాజ్యలక్ష్మి ఆశగా సమాధానంకోసరం తల్లి ముఖంలోకి చూస్తూను.

"అతడు ఇంతకు ముందే వచ్చి చూసి వెళ్లాడు. నీకు కూరుకు పట్టిందని లేపలేదు." అని తల్లి రాఘవమ్మ కుమార్తె కుదుటపడుతుందని ఆశతో అబద్ధం చెప్పింది.

"అయ్యో! నిజంగా వచ్చారా? వారు నన్ను చూడాలనే! ఎంత దురదృష్టవంతురాల్ని! చూడలేక పోయానే!" అని రాజ్యలక్ష్మి దుఃఖించింది.

"నువ్వు నిబ్బరంగా, మనోవ్యధను వొదులుకో, తల్లీ! క్రమంగా అతని మనస్సు నీ వైపుకు తిరుగుతూందిలే!" అంది తల్లి.

"నిజంగా, ఆయన నన్ను అర్థంచేసుకుని, ఆదరిస్తారా? అమ్మా, మళ్లీ రేపు ఉదయం వస్తానని చెప్పారా?"

"అతను వస్తానన్నాడు. నేనే రావొద్దు అన్నాను."అంది తల్లి నిజాన్ని కప్పిపుచ్చుతూను.

"అబ్బా! ఎందుకు రావద్దన్నావే, అమ్మా?"

"అతడు అసలే దుర్బలుడు. నీ స్థితి జూచి మరీ బేజారై పోతాడని డాక్టరు రానివ్వొద్దన్నాడు" అంది, రాఘవమ్మ కూతురుముఖంలోకి నమ్మకంగా చూస్తూ.

"ఆ డాక్టర్లకేం తెలుసు? ప్రపంచంలో ఎవరి మనోవేదన వాళ్లకు తెలుసుగాని...రేపు ఉదయం ఒక్కసారి పిలిపించమ్మా! కళ్లారా వార్ని చూడాలని ఉంది."

"సరే! అలాగే పిలిపిస్తాలే." అని హామీ యిచ్చింది తల్లి రాఘవమ్మ.

రాజ్యలక్ష్మి కలలు గంటూ ఉంది. 'భర్త వస్తాడు.' ఈ ఆలోచనతో గుండెలు తటతట కొట్టుకోవడం ప్రారంభించాయి. ఇంతవరకూ, ఎన్నడూ నోరార ఆప్యాయతతో మాట్లాడుకొని ఎరుగరు. ఇద్దరూ మేళగింపబడని తీగలు. ఆమె తన ప్రేమసంగీతాన్ని, భర్తకు వినిపించాలని ఎన్నోసార్లు ప్రయత్నం చేసి, రసాభాస చేసుకొని బాధపడి ఉంది. ఆయా సమయాల్లో కాసేపు కన్నీళ్లు విడిచేది. అంతేగాని ఎల్లకాలం గడపటం సాధ్యమౌతుందా?

"రేపు తన్ను చూడటానికి భర్త వస్తాడు. ఏం చెప్పాలి? —— .. ——. ఈ అవసానదశలో కూడా అనుతూ, అనుతూ మాటలో...హృదయం విప్పి మాట్లాడాలి? ఎలా మాట్లాడటం?" అని తెల్లవార్లూ రాజ్యలక్ష్మి ఆలోచిస్తూనే ఉంది.

మరునాడు ధర్మారావు తల్లిదండ్రుల పోరు, లోకం మాటలు వినలేక బలవంతంమీద భార్యని చూడటానికి అత్తవారింటికి వెళ్లాడు. అల్లుడి రాక అత్తకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. తన బిడ్డ తప్పకుండా బ్రతుకుతుందని ఆమెకు ఆశ కలిగింది.

"ఎల్లా ఉంది వొంట్లో?..." అన్నాడు అత్తగారిముఖంలోకి ముభావంగా చూస్తూ ధర్మారావు.

"మీరు దగ్గర వుంటే తగ్గుతుంది. వైద్యుడు కూడా అదే చెప్పాడు."

"బండికి వెళ్దామనుకొంటున్నానే?..."

"ఈ పూటే వచ్చి, ఈ పూటే వెళ్లటమా? పిల్ల మీచూపుకోసం అలమటించి పోతోంది. పిలిపించమని ఒకటే గోల."

"సరే, ఇంకా టైముందిలెండి. ఒక్కసారి చూచి మాట్లాడే వెళ్తాను..."

"కానీ, మీరు ఇప్పుడే మళ్ళీ వెళ్ళిపోతున్నట్టుమాత్రం పిల్లకు తెలియనీకండి."

"సరే."

"ఈపూటఅయినా నామాట విని కాస్సేపు పిల్లదగ్గర కూర్చొని మాట్లాడి వెళ్లండి."

"ఏం చెయ్యను? ఎక్కువకాలం వెళ్లబుచ్చటానికి రైలు మనకోసం ఆగదుగా?"

"ఈ ఉద్రేకంలో వెళ్ళి దాన్ని బాధించకండి. అది ఇహ ఎక్కువకాలం బ్రతికే ఆశ ఎలాగూ లేదు. ఈ దినాన్ని తలచుకొని భావి జీవితంలో మీరు దుఃఖించాల్సి ఉంటుంది" అంది దీనంగా అల్లుడి ముఖంలోకి చూస్తూ రాజ్యలక్ష్మితల్లి రాఘవమ్మ. అత్తగారు అన్న ఆఖరువాక్యం ధర్మారావుహృదయాన్ని సూటిగా వెళ్లి తాడించింది. దాంతో అతని హృదయానికి కప్పివున్న ఏదో తెర కొంత చినిగింది. రాజ్యలక్ష్మి మూలుగుతూ వున్న గదిలోకి ధర్మారావు తలుపు త్రోసుకొని వెళ్లాడు. భర్తను చూచి తెలియని ఉద్రేకంతో రాజ్యలక్ష్మి మంచంమీదనుంచీ లేవాలని లేవబోయింది. ధర్మారావు ఉండబట్టలేక భార్యను రెండు చేతులతో పట్టుకొని వారించి, పడుకోబెట్టాడు. రాజ్యలక్ష్మి తన శరీరానికి భర్తహృదయపూర్వకపు స్పర్శ తగలగానే ఎంతో ఆనందం, తెలియని సౌఖ్యానుభూతినీ పొందింది.

కొంతసేపటికి లేని ఓపిక తెచ్చుకొని రాజ్యలక్ష్మి భర్తముఖంలోకి చూస్తూ "క్షమించండి. మీరు నావల్ల ఏ ఒక్కరోజూ సుఖాన్ని పొందలేదు. భగవంతుడు యిచ్చిన యీ కురూపదేహాన్ని నే మార్చలేకపోయాను. ఏం చేసేది? అందుకే ఈ దేహాన్ని ఎంత త్వరగా వాలిస్తే అంత మంచిదనుకొంటున్నాను. అవసానకాలంలో నాదొక చిన్న కోరిక వుంది. పాలిస్తారా?" అని దీనంగా భర్తముఖంలోకి చూస్తూ రాజ్యలక్ష్మి అడిగింది.

ధర్మారావు హృదయం కరిగి "ఏమిటీ రాజ్యం?" అన్నాడు ఆదరణగా... భర్త హృదయపూర్వకపు పిలుపు రాజ్యలక్ష్మిని తన్మయురాలుగా చేసింది. కాసేపు మాట్లాడలేక ఆనందంలో ఊరుకొన్నది. ఆమెముఖంలో వెల్లి విరిసిన ఆనందరేఖలు ధర్మారావు హృదయాన్ని కప్పివున్న తెరను పూర్తిగా తొలిగించాయి. ఆమెలో భౌతిక పశుత్వ సౌందర్యం కండలు, కండలుగా తిరిగి లేకపోయినా, ఎంతో హృదయవికాసం, ఆత్మసౌందర్యం ఉందని ధర్మారావు గ్రహించగలిగాడు.

"ఆ...ఏమీ లేదు. నా అనంతరంకూడా మీరిలా జీవితంలో వెలుగు, సుఖం అంటూ లేకుండా బ్రతకటం నాకు ఎంతో బాధ. మీరు, నే పోయినాక, మీకు నచ్చిన మరో పిల్లని చేసుకొని కొన్నిరోజులన్నా జీవితం హాయిగా వెళ్లబుచ్చాలి. ఇదే నే కోరేది! అన్ని అవకాశాలు, శక్తిగల మీలాంటి వ్యక్తి ఇన్నాళ్లే గాకుండా, ఇహముందుకూడ యిలాగే బ్రతకటం నా అంతరాత్మకు యిష్టం లేని పని." అంటూ రాజ్యలక్ష్మి చేతిలో చెయ్యి వెయ్యమన్నట్టుగా భర్తముఖంలోకి చూచింది.

ధర్మారావుకు తానేదో జ్ఞానోపదేశం పొందుతున్నట్టుగా ఉంది. భార్యకోరిక ధర్మారావుకు ఆమె హృదయంలో భద్రమై గాఢంగా పేరుకొని వున్న అనురాగాన్ని విప్పి చూపింది. ధర్మారావు భార్య ముఖంలోకి పదే పదే చూడసాగాడు. ఆమెలో గల అందవికారం ఇప్పుడతని కంటికి వెతుకుదామన్నా, కల్పించుకొందామన్నా అందకుండా బోయింది. ఒక సారిగా కుర్చీలో కూర్చొని వున్నవాడు కాస్తా లేచి వెళ్లి, భార్యపక్కలో కూర్చొని, ఆమెను తన చేతుల్లోకి తీసుకొని నుదటిపై ముద్దు పెట్టాడు. కూతురుకు మందు ఇవ్వటానికై గది తలుపు త్రోసిన రాఘవమ్మ యీ దృశ్యం చూచి ఆశ్చర్యపడ్డది.

క్రమంగా నెలరోజుల్లో రాజ్యలక్ష్మికి కులాసా చిక్కింది. భార్య పూర్తిగా ఆరోగ్యవంతురాలయ్యిందాక ధర్మారావు ఇంటికి వెళ్లలేదు.

రాజ్యలక్ష్మి ధర్మారావులు కలిసి మెలిసి ఆనందంతో కాపురం చెయ్యటంలో గల పరిణామాన్ని అర్థం చేసుకోలేక లోకం తెల్లబొబ్బ అవుతూ ఉంది.

అశోకుడు

(10 వ పేజీ తరువాయి)

అ: ఉహుహూ! మేం శాకాలంగా మార్య మతస్థుల మన్నామా? కాకపోయినా మా పాకశాల మా ఒక్కరి రుచి కనుకూలించడానికే యేర్పడ్డదా? దాన్లో దేవేర్లే వుండేవారు—కొన్ని వందలమంది. వాళ్లలో నెవరి కేది రుచించేనో? మా కదంతి పట్టింపు లా!

నే: చిత్తం: కేశే క్గంటే కలింగ రాజకుమార్తె......

అ: ఆ. ఆమె వుండేవారు; వారు బౌద్ధులు.

నే: తాము కారుగా?

అ: (చిరునవ్వుతో) వారు మావద్ద నుండేదానికీ, మేం బౌద్ధులం గాకపోవడానికీ యేమి లాంటి సంబంధం?

నే: తమ రణాజ్ఞాంకిత నే పేరు విన్నానండీ!

అ: (ఆశ్చర్యంతో) ఏమిటి, అలెగ్జాండరా? అ దేవదారం, రామా, రప్పా!

నే: అదేమి స్వామీ, అట్లా గంటారు! ఆయన ప్రపంచవిజయుల్లో నొకరు! తమతాతగారి కాలంలో వచ్చాడని, ఏదేమో చేశాడని అనుకుంటారే మాకాలంవాండ్లు!

అ: ఆయన పెవడో, ఆయనపేరుకూడా మేం వినలా. మాతర్వాత తెవడైనా వచ్చాడేమో?

నే: (ఆశ్చర్యపడి చూస్తుంటూ.)

అ: ఎందుకట్లా చూస్తావ్? మీకాలం వాండ్లకు మన చరిత్ర బాగా తెలుసునని వారి నమ్మకం, నినమ్మకం గాబోలు. మా తర్వాత వచ్చేవా ర్నెవరైనా అది కనుక్కో. వాండ్లేమైనా చెప్పగలరేమో!

నే: చిత్తం: తమ సామ్రాజ్యంలో పరిపాలనాక్రమ మెప్పటిదండీ?

అ: అదేమిటోయ్, మీకాలం వాండ్ల ప్రశ్నలు కొన్ని మా కర్థం గావు. పరిపాలనాక్రమ మెప్పటి దంటే, మా కెట్లా తోస్తుందంటే—తమ కత్తెప్పటిది, తమ భోజనవిధాన మెప్పటిదీ అన్నట్లుంటుంది. దాని మొదలెవరు చెప్పగలరు? అనుశ్రుతంగా వస్తూన్న పరిపాలనాక్రమ మది. దాన్ని కాలానుగుణ్యంగా బుద్ధిమంతులు మారుస్తూ వుంటారు. మా వంశం వారి సామ్రాజ్య మేర్పడగానే కొన్ని మార్పు లేర్పడ్డాయి; అవికూడా అట్టే లేవు. ఎందువల్లనంటే మహాపద్మనందుడించుమించంత రాజ్యాన్ని పాలించాడుగా, రాక్షసమంత్రి సలహాతో. దాన్నంతా సంపుటంజేసి వారి అనుభవాన్ని బట్టి, అప్పటి యవసరాన్ని బట్టి చాణక్యులవారు కొన్ని చిన్న మార్పులు జేసి, వారి అర్థశాస్త్రాన్ని నిర్మించారు.

నే: చిత్తం. ఆ క్రమాన్ని కొంచెం క్లుప్తంగా సెలవిప్పించి నన్ను కృతార్థుణ్ణి చేయండి.

అ: ఏముందోయ్? సామ్రాజ్యపరిపాలనన్నే తగ్గట్టు మార్చి మండలానికి, దాన్నట్లాగే మార్చి రాష్ట్రానికి, దాన్ని తగుమాత్రం మార్చి నగరానికి, గ్రామానికి యేర్పరిచాం.

నే. అన్ని పంచాయితీ లేమిటండీ?

అ: అందులో నేముందోయ్? నలుగురికి సంబంధించిన పెద్దల్నలుగురు సంప్రదించి చేస్తే బాగుంటుంది ఒక్క వ్యక్తి నిర్ణయించడం కంటేనని మన పూర్వుల అభిప్రాయం. దాన్ననుసరించి అన్ని పంచాయితీలు కనుపిస్తాయ్. వాని నిర్ణయాల్ని సామ్రాట్టు, మండలపతులు, రాష్ట్రపతులు, గ్రామాధికార్లు నెరవేర్చేవారు. ఆ నిర్ణయాలన్నిటికీ ధర్మశాస్త్ర మాధారం. దాన్ని మార్చాల్సిన అవసరం తటస్థిస్తే చక్రవర్తి ధర్మశాస్త్ర వేత్తల సభలో విచారించి మార్చేవారు.

నే: సైన్యానిక్కూడా నిన్ని అధికారాలుంటే పనెట్లా జరిగేది?

అ: సైన్యానికి సంతనవిషయంలో పంచాయితీల పాటుండేదికాని కార్యనిర్వాహక విషయం చక్రవర్తిగారి ఆజ్ఞ ననుసరించుండేది: అది సేనాపతులద్వారా జరిగేది.

నే: చిత్తం. సైన్యమంటే జ్ఞాపక మొస్తూంది. తమ రాజనీతివల్ల ప్రజల యుద్ధపాటవం తప్పి దేశం బలహీన మైందంటా రేమిటండీ?

అ: ఏమోనోయ్. మే ముండగా మా కెక్కడా ఆ సూచిక కనుపించలా. అది తర్వాతి వారికి తెలియాల్సిన విషయం. మా మటుకు మాటూ విధవపాటవ మెట్లాబోతేనేమని, సామరస్యంతో తేలని తగాదా వుంటుందా? అసలు సత్ప్రవర్తకులకు తగాదా లెందుకొస్తాయీ అని అనుపించేది.

నే: చిత్తం: సామ్రాజ్యం తమ తర్వాతి తరంలోనే......

అ: ఆ. విచ్ఛిత్తైంది. ఏం జేస్తామోయ్? ఎంతవారన్నా పుత్రుల్ని గనగలరు గాని వారి గీతల్ని, బుద్ధుల్నిగూడా కనగలరా? ముగ్గుర్ని పిలిచి "నాయన్లారా, పెద్దవారి మాటపలుకుల్లో నిద్దరూ వుండి సమిష్టిత్వం చెడకుండా చూడండి"అని చెప్పాం. వాండ్ల సమర్థ కుదరక విభజించుకుని తర్వాతకూడా మీది మంచిది, మాది చెడ్డదీ అనుకుని, యెంతో కృషిసల్పి మేం మూసేసిన యుద్ధప్రబంధాన్ని విప్పి ఒకట్రెండో ప్రకరణాలు చదివి పాడైనారు. పోనీ మే మేం జేయగలం? వాండ్ల గ్రహచారవశాత్తు ఏ రాక్షసులవారంటి మంత్రో లాకపోయె. ఉన్నర చిల్లరమంత్రులు, రాజులు తట్లాడితేనే మన పటాలు బాగా సాగుతాయని వాండ్లలో సమిధలేసి విరోధాగ్నిని పెంచిరి. పోనీ యేం జేస్తాం?

నే: చిత్తం: అది బహువిచారకారణం.

అ: కాకే మాతుందోయ్. మా కాలాన్నట్లా ప్రకాశించమం దెవరు? అంత వెలుక్కు దగ్గ చీకటుండొద్దూ? మా తర్వాతవారికి మళ్లే సంతానంలో తగ్గవాడికే రాజ్య మొప్పగించే ఊహ మాకు తట్టలా. సరే కానీ, యిక వెళ్తాం. బౌద్ధులకుగూడా స్వర్గంలో స్థానా లేర్పరిచే ఆలోచన్లు జరుగుతున్నాయ్. దాన్లో మా సలహా అవసరం.

నే: చిత్తం: స్వామి, శ్రమ, క్షమించండి.

అ: ఏం శ్రమోయ్? (నిష్క్రమి)

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో; రాజమండ్రి